విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 20, జూలై 2025

పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని ఎంపీడీవో సి.శివమల్లేశ్వరప్ప పిలుపునిచ్చారు. సశిరివెళ్ల మేజర్ పంచాయతీ ఈఓ అశ్విని కుమార్ అధ్యక్షతన శనివారం స్వచ్ఛంద స్వర్ణాంధ్ర నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బంది అంగన్వాడి ఆశా వర్కర్లు పారిశుద్ధ కార్మికులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడటం వల్ల క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధులు సంభవిస్తాయని ప్లాస్టిక్ కాలుష్యం సమాజానికి పెను సవాల్‌గా మారిందని అన్నారు. అనంతరం ఈవో అశ్విని కుమార్ సర్పంచ్ లక్కాకుల చంద్ర ఉపసర్పంచ్ ఇంతియాజ్ వార్డు మెంబర్ ముళ్ళ తదితరుల ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులను పట్టు శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానం చేశారు. గ్రామంలోని వీధులు పరిసరాలు పరిశుభ్రంగా ఉండేందుకు కృషి చేస్తు శ్రమిస్తున్న పారిశుద్ధ్య కార్మికులను సన్మానం చేసి ప్రోత్సహించడం మానవ నైజం తెలిపారు.

బాబు మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : తప్పుడు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మోసాలను ప్రజలకు తీసుకువెళ్లాలని బనగానపల్లి మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని వైసీపీ కార్యాలయం నందు జడ్పీ చైర్మన్ ఎర్రబో తుల పాపిరెడ్డితో కలిసి బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కాటసాని మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా సూపర్ సిక్స్ అంటూ కూటమి ప్రభుత్వం మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేసింది అన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తుంటే కూటమి ప్రభుత్వం మభ్యపెట్టి రాజకీయం చేస్తున్నదని తెలిపారు. వైసిపి కార్యకర్తలను నాయకులను వేధించిన కూటమి ప్రభుత్వ నాయకులను వదిలిపెట్టి ప్రసక్తే లేదన్నారు. ప్రభుత్వ నిబంధనలను గాలికి వదిలేసి తెలుగుదేశం నాయకులకు వత్తాసు పలికే అధికారులకు భారీ మూల్యం తప్పదన్నారు. మండలంలో త్రాగునీటి కోసం ప్రజలు అల్లాడిపోతుంటే మంత్రి ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజాక్షేత్రంలోకి వస్తారు అంటేనే కూటమి ప్రభుత్వం వనికిపోతున్నదన్నారు. వైసీపీకి ప్రతిపక్ష హోదా ఇవ్వకుండా అసెంబ్లీలో ప్రజల గొంతు నొక్కుతున్నారని అందుకే వైసీపీ అధినేత ప్రజా క్షేత్రంలోకి వస్తారని తెలిపారు. కార్యక్రమంలో వైసీపీ జిల్లా ప్రచార కార్యదర్శి రామ్మోహన్ రెడ్డి, నియోజవర్గ వైఎస్ఆర్సిపి యువజన విభాగం అధ్యక్షులు పేరం నందకిషోర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఎస్ వెంకట కృష్ణారెడ్డి, ఈశ్వరయ్య,పేరం సత్యనారాయణ రెడ్డి, మొలక రాజారెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, ఎస్ రామ్ రెడ్డి, నందిపాడు గురివిరెడ్డి, పెద్దవంతుర్ల వెంకటేశ్వర్ రెడ్డి, బి.వెంకటసుబ్బయ్య, డాక్టర్ దస్తగిరి, బాబూజీ, తదితరులు పాల్గొన్నారు

ఇళ్లను బుల్డోజర్లతో కూల్చడం వెంటనే ఆపాలి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : సోషియల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా దేశవ్యాప్త నిరసనలో భాగంగా నంద్యాల పట్టణంలోని గాంధీచౌక్ నందు అస్సాంలోని పేదలు, మైనార్టీలపై అస్సాంలోని బిజెపి ప్రభుత్వం బుల్డోజర్లతో వారి ఇళ్లను కూల్చడాన్ని వ్యతిరేకిస్తూ నిరసన ప్రదర్శన శనివారంప చేయడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో ఎస్ డిపిఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు హఫీజ్ అతావుల్లాఖాన్ మాట్లాడుతూ అస్సాంలోని బిజెపి ప్రభుత్వం రాక్షసత్వంగా వ్యవహరిస్తుందని పేదలు, అణగారిన వర్గాల, మైనార్టీ వారికి చెందిన ఇండ్లను బుల్డోజర్లతో కూల్చివేయడం అన్యాయమని, ఇటువంటి మూర్ఖపు చర్యలను, రాజ్యాంగ విధ్వంస చర్యలను ప్రభుత్వం వెంటనే ఆపాలని, దీనిని ప్రతి ఒక్క భారతీయుడు తీవ్రంగా ఖండించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ డిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎజాస్ హుస్సేన్, ఇన్సాఫ్ కమిటీ రాష్ట్ర నాయకులు బాబా ఫక్రుద్దీన్, ఎస్ డిపిఐ నంద్యాల అసెంబ్లీ నాయకులు హనీఫ్, ఉపాధ్యక్షులు మాజిద్ ఖాన్, కార్యదర్శి సులేమాన్,సుల్తాన్ అసెంబ్లీ నాయకులు అక్తర్ హుస్సేన్, రిజ్వాన్ ఆలం, కరీముల్లా, సోహైల్, సిద్దిక్ తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో ఘోర రోడ్డు ప్రమాదం

విశాలాంధ్ర - కోవెలకుంట్ల : కోవెలకుంట్ల పట్టణం గ్రామపంచాయతీ కార్యాలయం సమీపంలో శనివారం లారీ ఢీ కొనడంతో బైక్‌పై వెళ్తున్న ధరణి కుమార్ (20) అనే యువకుడు మృతి చెందాడు. మృతుడు ధరణి కుమార్ తల్లి అల్లూరి చెన్నమ్మతో కలిసి పట్టణంలోని గడ్డవీధిలో నివాసం ఉంటున్నాడు. తల్లి చెన్నమ్మతో పాటు ధరణి కుమార్ స్థానిక వందే మార్ట్‌లో పనిచేస్తున్నడు విధులకు వచ్చేందుకు జమ్మలమడుగు టర్నింగ్ నుండి గ్రామపంచాయతీ వైపు వస్తుండగా అదే మార్గంలో వస్తున్న లారీ ఢీకొనడంతో ప్రమాదవశాస్తూ లారీ టైర్ల కింద పడి సంఘటనా స్థలంలోనే మృతి చెందాడు. మృతుడి తండ్రి ప్రభాకర్ గత కొన్ని సంవత్సరాల క్రితం మృతి చెందాడు. ఎదిగొచ్చిన కొడుకు కుటుంబానికి ఆసరాగా ఉంటున్న సమయంలో ఒక్కగానొక్క కొడుకు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో తల్లి చేన్నమ్మా రోదనలు మిన్నంటాయి. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

మంత్రి బీసీ పరామర్శ : పట్టణంలో స్వచ్ఛ ర్యాలీలో పాల్గొనేందుకు వచ్చిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ప్రమాద విషయం తెలుసుకుని సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాద తీవ్రతను గమనించారు. ప్రమాదంలో యువకుడు మృతి చెందడంపై విచారం వ్యక్తం చేసిన మంత్రి బాధిత కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

మండల వ్యాప్తంగా మోస్తారు వర్షం

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల: మండల వ్యాప్తంగా శనివారం సాయంత్రం ఓ మోస్తారు వర్షం కురిసింది. ఉరుములతో కూడిన మోస్తారు వర్షం పడడంతో ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. మండలంలోని చింతలాయిపల్లి, మదనంతపురం,అంకిరెడ్డిపల్లి, బందార్లపల్లి, కనకాద్రి పల్లి, ఇటిక్యాల, తుమ్మలపెంట, అబ్దుల్లాపురం తదితర గ్రామాల్లో వర్షం కురవడంతో ప్రజలు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నెల రోజులుగా మేఘాలు తప్ప చినుకు జాడ లేకపోవడంతో పాటు ఎండలు ఉక్కపోతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.ఆయా గ్రామాల పరిధిలో వర్షాధారంగా సాగు చేసిన పంటలు కూడా తీవ్ర వర్షాభావంతో ఎండు దశకు చేరడంతో రైతన్నలు ఆందోళన చెందుతున్న దశలో మోస్తరు వర్షం కురవడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. భూగర్భ జలాలు పెరిగేంత వర్షం కానప్పటికీ సాగు చేసిన పంటలకు మాత్రం ఊపిరి పోసిందని చెప్పవచ్చు..

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ : ప్రిన్సిపల్

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల పరిధిలోని యర్రగుంట్ల గ్రామ పరిధిలో గల గంగుల తిమ్మారెడ్డి మెమోరియల్ జూనియర్ కళాశాల విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసినట్లు ప్రిన్సిపల్ శ్రీనివాసులు పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సహకార సౌజన్యంతో కళాశాలకు వచ్చిన టెస్టు పుస్తకాలు,నోట్ పుస్తకాలు, రికార్డు పుస్తకాలు పంపిణీచేసి విద్యార్థుల జీవితాన్ని ఉన్నతంగా మార్చే శక్తి పుస్తకాలకు ఉందని తెలియజేశారు. టెస్ట్ పుస్తకాలు ఎవరైతే అధికంగా చదువుతారో వారు పబ్లిక్ పరీక్షల్లో అధికం మార్పులు సాధిస్తారని విద్యార్థులకు సూచించినట్లు ప్రిన్సిపల్ శ్రీనివాసులు తెలిపారు. కళాశాల అధ్యాపక అద్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్లాస్టిక్‌తో మానవజాతికి ప్రమాదం

విశాలాంధ్ర - నంద్యాల రూరల్ : ప్లాస్టిక్ వస్తువులు వాడటం వల్ల మానవజాతికి అలాగే జీవజాతులకు ఎంతో ప్రమాదం జరుగుతుందని, ప్రకృతి వాతావరణంలో మార్పులు జరిగి అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని నంద్యాల ఎంపీడీవో సుగుణశ్రీ, మండల విద్యాధికారి బ్రహ్మనాయక్‌లు తెలిపారు. శనివారం మండలంలోని చాబోలు గ్రామంలో సచివాలయం కార్యాలయం నందు గ్రామ కిరాణం షాపుల యజమానులతో, చిన్నపాటి వ్యాపారస్తులతో" ప్లాస్టిక్ వాడకం వల్ల నష్టాలు- నివారణ మార్గాలు" అవగాహన కల్పించారు.అనంతరం షాప్ యజమానులతో గ్రామ సచివాలయ సిబ్బందితో గ్రామస్తులతో ఎలాంటి ప్లాస్టిక్ వస్తువులు ఉపయోగించమని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శెట్టి ప్రభాకర్, ఇఓఆర్డి నాగజ్యోతి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

50 బంగారు కుటుంబాలు ఎంపిక..

విశాలాంధ్ర- రుద్రవరం : మండల పరిధిలోని ఆలమూరు గ్రామంలో 50 బంగారు కుటుంబాలను ఎంపిక చేయడం జరిగిందని తహసీల్దార్ మల్లికార్జునరావు అన్నారు. శనివారం ఆలమూరు గ్రామంలో పేదల భవితకు బంగారు బాటను వేసేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం పీ4ను ప్రవేశపెట్టడం జరిగింది. శనివారం గ్రామంలోని 50 కుటుంబాలను బంగారు కుటుంబాలుగా ఎంపిక చేసి వాటి మార్గద ర్శకులుగా ఏడు మందిని ఉంచడం జరిగిందని గ్రామసభలో తహసీల్దార్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ బంగారు కుటుంబంలో చేరుటకు అర్హులైన వారు ఉంటే చేర్పించాలని ఆయన సూచించారు. బంగారు కుటుంబాల భవితకు మార్గదర్శకులు తోడుపాటును అందించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీదేవి, కార్యదర్శి పాములేటి, ఎంపీటీసీ మీరంబి, టిడిపి నాయకులు లక్ష్మీనారాయణ, బ్రహ్మయ్య, వెంకటసుబ్బయ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల జిల్లాను ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు సమన్వయంతో కృషి చేయాలని రాష్ట్ర మైనార్టీ, న్యాయ, సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్యాలయ సమీపంలో "స్వచ్ఛత ప్లాస్టిక్ నిర్మూలన"కార్యక్రమంలో మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గనియా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు స్వర్ణాంధ్ర, స్వచ్ఛంద్ర కార్యక్రమంపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. నంద్యాల మున్సిపాలిటీలో దాదాపు 700 మంది సిబ్బంది పనిచేస్తున్నారని వీరందరూ సమన్వయంతో పట్టణంలో పారిశుధ్య కార్యక్రమాలు విరివిగా చేపట్టాలన్నారు. మున్సిపల్ అధికారులు అక్రమ కట్టడాలపై దృష్టి పెట్టి నివారించాలన్నారు. బ్రాందీ షాపులు, హోటల్ల దగ్గర డిస్పోజబుల్ గ్లాసులు వేసి ఆ ప్రాంతాలను అపరిశుభ్రంగా మారుస్తున్నారని, వీటిపై పోలీస్, మున్సిపల్ యంత్రాంగం దృష్టి పెట్టి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శేషన్న, మునిసిపల్ అధికారులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుదాం

విశాలాంధ్ర - కోవెలకుంట్ల : పట్టణ పరిధిలోని గ్రామపంచాయతీ కార్యాలయం పరిధిలో శనివారం స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రోడ్లు భవనాల పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో కోవెలకుంట్ల బస్టాండ్ సర్కిల్ వరకు ర్యాలీగా వెళ్లి మానవహారంగా ఏర్పడి ప్లాస్టిక్ వినియోగము వలన కలిగే అనర్థాల గురించి, చెట్లు నాటడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి మంత్రి వివరించారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్‌కు వ్యతిరేకంగా నిర్వహించిన ర్యాలీలో పెద్ద ఎత్తున పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు, వివిధ శాఖల అధికారులు అనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డితో కలిసి స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ విద్యార్థులు, ఉపాధ్యాయులు, కూటమి నేతలు చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పవన్ కుమార్ రెడ్డి, ఎంపీడీవో వరప్రసాదరావు, ఈవో ప్రకాష్ నాయుడు, ఎంఈఓ వెంకట సుబ్బయ్య, టిడిపి నాయకులు గువ్వల సుబ్బారెడ్డి, టిడిపి యువ నాయకుడు పేరా శ్రీధర్ రెడ్డి, మురళి, పెనుగొండ శేఖర్, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకాలను నిషేదిద్దాం

విశాలాంధ్ర - ప్యాపిలి : ప్లాస్టిక్ వాడకాలను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేసి పర్యావరణాన్ని కాపాడుకుందామని మండల స్పెషల్ ఆఫీసర్ హరనాథరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు అన్నారు. శనివారం స్థానిక పంచాయతీ కార్యాలయం ఆవరణంలో ఈవో శివకుమార్ గౌడ్ వీరి ఆధ్వర్యంలో గ్రామసభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల స్పెషల్ ఆఫీసర్ హరనాథరెడ్డి,ఎంపీడీవో శ్రీనివాసరావులు మాట్లాడుతూ పట్టణంలో దుకాణాలలో ప్లాస్టిక్ కవర్లు పూర్తిగా నిషేధించాలని, ప్రజలు కూడా ప్లాస్టిక్ బాటిల్, కవర్లు పూర్తిగా నిషేధించాలని దుకాణాల యజమానులు సాధ్యమైనంత వరకు వినియోగదారులకు ప్లాస్టిక్ కవర్లు, డిస్పోజల్ గ్లాసులు, పూర్తిగా నివారించేందుకు తమ వంతు సహకారం అందించాలని వారన్నారు. మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కృషి చేయాలి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ సుజాత అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్లాస్టిక్ వినియోగంపై ఆసుపత్రి సిబ్బంది, రోగులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం సుజాత మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్లాస్టిక్ వాడకం వల్ల ఎన్నో దుష్పరిమాణాలు ఉన్నాయని వివరించారు. ప్రస్తుతం ప్లాస్టిక్ వాడకం విపరీతంగా పెరిగిందని ఇది ప్రమాదకరమన్నారు. దీని నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.

ప్రజలు ప్లాస్టిక్ వినియోగం నిషేధించాలి

విశాలాంధ్ర - పాములపాడు : ప్రతిఒక్కరు ప్లాస్టిక్ వినియోగాన్ని ఆపాలని మండల ప్రత్యేక అధికారి ఎంవి ఎస్ రాజు తెలిపారు. మండలం కేంద్రమైన పాములపాడులో మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ఎంపీడీవో చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అధికారి ఎంఎస్‌వి రాజు పాల్గొన్నారు. ముందుగా ర్యాలీ నిర్వహించి మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగంపై నిషేధం, ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల కలిగే నష్టాలు గురించిప్రజలకు తెలిపారు. అనంతరం గ్రామం నందు షాపులకు అవగాహన కల్పించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం నందు పాములపాడు గ్రామంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులైనా (కలబండి నాగన్న,అవుకురు ప్రభాకర్,అవుకురు బాలన్న,వాచ్మెన్ దాసు,లంకె మునిస్వామి)వారి యొక్క సేవా కార్యక్రమాలను గుర్తించి వారిని మండల ప్రత్యేక అధికారి, మండల అభివృద్ధి అధికారిచే శాలువాతో సత్కరించారు. మండల అధికారులు,సర్పంచులు,ఎన్నో కార్యకర్తలు, గ్రూప్ మెంబర్స్ పాల్గొన్నారు.

రేజంగుల యాత్ర విజయవంతం

విశాలాంధ్ర-పాణ్యం : అఖిల భారత యాద మాసభ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు రేజాంగులు కలిసి యాత్ర విజయవంతం విజయవంతం కావడం జరిగిందని అఖిల భారత యాదవ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షురాలు మహేశ్వరి అన్నారు. శనివారం పాణ్యం గ్రామానికి యాత్ర రావడంతో స్థానిక యాదవ సంఘం రేజంగుల కలశ యాత్రకు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు.అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షురాలు మహేశ్వరి, రాయలసీమ జిల్లాల కన్వీనర్ శేష పని యాదవ్, కాటమరాజు పచ్చిక బీళ్ళ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు సిఎంఆర్ యాదవ్ అహిరేజ్మెంట్ పునరుద్దిం చకపోతే నవంబర్ 18వ తేదీన ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద దేశవ్యాప్తంగా ఉన్న యాదవులు అందరూ కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని వారు మాట్లాడారు. పెరుగు శివకృష్ణ యాదవ్ శ్రీనివాసులు యాదవ్ సుబ్బకిష్ణ యాదవ్ బాలరాజు యాదవ్ వంశీకృష్ణ యాదవ్ ,ఎల్ల సుబ్బయ్య యాదవ్, సునీల్ యాదవ్ ,రమణ యాదవ్, గుర్రప్ప యాదవ్, సుధాకర్ యాదవ్, నాగమల్లేశ్వరి యాదవ్, బాలయ్య యాదవ్, యాదవ యువకులు పెద్ద ఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

ప్లాస్టిక్ రహిత సమాజానికి కృషి

విశాలాంధ్ర - చాగలమర్రి : ప్లాస్టిక్ భూతాన్ని నిర్మూలించి ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా బీసీ సంక్షేమ అధికారి, మండల ప్రత్యేక అధికారి జగ్గయ్య, ఎంపీడీఓ రాజేంద్ర ప్రసాద్‌లు కోరారు. స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ తులసమ్మ ఆధ్వర్యంలో స్థానిక పాత మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయం నుంచి గాంధీ సెంటర్,మైన్‌బజార్, పాత బస్టాండ్ వరకు సచివాలయ,గ్రామ పంచాయతీ వెలుగు,రెవెన్యూ ,పారిశుద్య సిబ్బందితో కలిసి ప్లాస్టిక్ వాడకంపై ప్రజలకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా దుకాణదారులకు ప్లాస్టిక్ నిర్మూలనపై అవగాహన కల్పిస్తూ నోటీసులు అందజేసారు. కార్యక్రమంలో పిఆర్ ఏఈ కొండారెడ్డి,ఈఓ తారకేశ్వరీ,ఏపిఎం నాగమ్మ,ఎంసీఓ రాజ్‌కుమార్,తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్‌ను విడనాడుదాం : జాకీర్ హుస్సేన్

విశాలాంధ్ర - మిడుతూరు: ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని మండల ప్రత్యేక అధికారి జాకీర్ హుస్సేన్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రమైన మిడుతూరులో ఎంపీడీవో దశరథ రామయ్య అధ్యక్షతన స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలోభాగంగా ప్లాస్టిక్ వాడకం వలన కలిగే నష్టాలపై విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి బస్టాండ్‌లో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రపంచంలో సవాలుగా మారిన ప్లాస్టిక్ వాడకం తగ్గించి.. పర్యావరణ రహిత ఉత్పత్తులను వినియోగిద్దామని పిలుపునిచ్చారు. పర్యావరణ వలన కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ప్లాస్టిక్ కవర్లను అమ్మకుండా దుకాణదారులకు నోటీసులను అందజేశారు. గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి, ఇ ఓ ఆర్ డి సంజన్న, ఎంఈఓ 1 పై జున్నిసా బే, ఎంఈఓ 2 మల్లికార్జున నాయక్, జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయి తిమ్మయ్య, పంచాయతీ సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బనగానపల్లె ఈవోఆర్డీగా బాలాంజనేయులు

విశాలాంధ్ర- బనగానపల్లె: బనగానపల్లె మండల ఈవోఆర్డీగా బాలాంజనేయులు పదవి బాధ్యతలు శనివారం చేపట్టారు.రుద్రవరం నుంచి డిప్యూటేషన్‌పై బనగానపల్లెకు రావడం జరిగింది. ఈవోఆర్డీగా అదనపు బాధ్యతలు నిర్వహించిన ఈవో బొమ్మిరెడ్డి సతీష్ కుమార్ రెడ్డి ఈవోగా కొనసాగుతున్నారు. నూతన ఈఓఆర్‌డి బాలాంజనేయులుని పలువురు అధికారులు ప్రజలు కలిసి శుభాకాంక్షలు తెలపారు.

ఛాత్రాలయ పుస్తకాలు, నిత్యావసర సరుకులు పంపిణీ

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సీనియర్ సభ్యుడు కశెట్టి చంద్రశేఖర్ కుమార్తె కశెట్టి తన్మయి జన్మదినోత్సవ సందర్భంగా కశెట్టి చారిటబుల్ ట్రస్ట్ తరఫున మహానంది రోడ్డులో ఉన్న ఎయిమ్ ఫర్ సేవ బాలికల చాత్రాలయంలో ఇరవై వేల రూపాయల ఖరీదైన పుస్తకాలను, నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తనతోపాటు ఈ నెలలో పుట్టిన రోజు జరుపుకోబోతున్న బాలికలతో కలిసి కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేశుల నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ, జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు, లయన్స్ ప్రాంతీయ చైర్మన్ సుధాకర్ రెడ్డి, జోనల్ చైర్మన్ నిజాముద్దీన్, సీనియర్ సభ్యులు డాక్టర్ గెలివి సహదేవుడు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ తన్మయి గత పది సంవత్సరాలుగా తన జన్మదినోత్సవం సందర్భంగా బాలికలకు అవసరమైన పుస్తకాలను, నిత్యావసర వస్తువులు ఇవ్వడం ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి తాతిరెడ్డి భాస్కరరెడ్డి, కోశాధికారి అమిదేల జనార్ధన్, లయన్స్ క్లబ్ ల ప్రాంతీయ చైర్మన్ పీ.వీ. సుధాకర్ రెడ్డి, జోనల్ చైర్మన్ నిజాముద్దీన్, కసెట్టి చంద్రశేఖర్, శ్రీకాంత్, చంద్రమోహన్, నిర్వహకులు మోక్షేశ్వరుడు, బాలికలు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర - నందికొట్కూరు : ప్రజా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని కులమత భేదాలు చూడకుండా ప్రజలందరికి మేలు చేసే మంచి ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని ఎమ్మెల్యే గిత్త జయ సూర్య అన్నారు. మండల పరిధిలోని బిజినవేములలో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి ప్రచారాన్ని శనివారం సర్పంచ్ రవియాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ, సంక్షేమ పథకాల అమలులో ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఏడాది కూటమి పాలనలో అందించిన సంక్షేమం, చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ఎమ్మెల్యే జయసూర్య ప్రజలకు కరపత్రాలు అందచేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో తొలి అడుగు కార్యక్రమం ఎంతో ఉత్సాహంగా సాగుతుందన్నారు. ఏ గ్రామానికి వెళ్లిన, ఏవార్డుకి వెళ్లిన ప్రజలు నవ్వుతూ స్వాగతం పలుకుతున్నారని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో నందికొట్కూరు వ్యవసాయ కమిటీ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి సబీహా పర్వీన్, ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం శర్మ, తహసీల్దార్ శ్రీనివాసులు, వ్యవసాయ అధికారి షేక్షావలి, వెలుగు ఏపీయం శ్రీనివాసులు, టీడీపీ నాయకులు పలుచాని మహేశ్వర రెడ్డి, గ్రామ టీడీపీ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అహిర్ రేంజిమెంట్ ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్: భారత సైన్యంలో అహిర్ రేంజిమెంట్ యాదవ రేంజిమెంట్ ఏర్పాటు చేయాలని అఖిల భారత యాదవ మహాసభ రాయలసీమ జోన్ కన్వీనర్ శేషఫణి యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెజాంగ్‌లా రాజ్ కలశ యాత్ర ఆత్మకూరు చేరుకుంది. నంద్యాల టర్నింగ్ వద్ద అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర యువత అధ్యక్షులు శివరామకృష్ణ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి రఘు రాముడు యాదవ్, నియోజకవర్గ కన్వీనర్ బాలస్వామి యాదవ్, యాదవ్‌ల ఆధ్వర్యంలో కలశ యాత్రకు ఘన స్వాగతం పలికారు. పట్టణంలోని గొల్లపేట, గాంధీ పార్క్, గౌడ్ సెంటర్, వెంకటేశ్వర కల్యాణ మండలం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో పర్యటించిన మంత్రి బీసీ

విశాలాంధ్ర - కోవెలకుంట్ల : పట్టణంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను ప్రత్యేకంగా పరిశీలించిన రాష్ట్ర రోడ్లు ,భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి శనివారం పరిశీలించారు. కోవెలకుంట్ల పట్టణ పరిధిలోనిసాయి నగర్, వాల్మీకి నగర్ వీధుల్లో రూ.30 లక్షల నిధులతో నిర్మిస్తున్న డ్రైనేజీ, సిమెంట్ రోడ్డు పనులను పర్యవేక్షించి.. నాణ్యతా ప్రమాణాలు పాటించాలని అధికారులకు సూచించారు. ఆయా అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశించారు.

చెంచులు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం

విశాలాంధ్ర - కొత్తపల్లి: చెంచులు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎర్రమఠం వైద్యాధికారి జబ్బీర్ తెలిపారు. శనివారం ఎర్రమఠం ప్రభుత్వ వైద్యశాల పరిధిలో ఉన్న జానాల గూడెం, బలపాల తిప్ప చెంచు గూడెంలలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉండడంతో గిరిజనులు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం పి హెచ్ ఓ రాఘవేంద్ర, ఎం ఎల్ హెచ్ పి రాజేష్ ఏఎన్ఎం శాంతమ్మ నిర్మల జయమణి వైద్య సిబ్బంది ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 20, జూలై 2025

మా గ్రామాన్ని ఎడారిగా మార్చొద్దు

- మైనింగ్ అధికారులు అడ్డుకున్న గ్రామస్తులు
- సుమారు 2 గంటలపాటు అధికారులతో వాగ్వాదం

విశాలాంధ్ర - ఆలూరు : మండలంలోని హతిబెళ్లగల్ గ్రామం శివారు ఉన్న కొండలో క్వారీ ఏర్పాటు చేసి, గ్రావెల్‌ను తరలించి, గ్రామాన్ని ఎడారి చేయొద్దని గ్రామస్తులు ఆందోళనకు దిగారు. గ్రామ సమీపంలో గ్రావెల్ తవ్వకాలపై మొండిగా వ్యవహరిస్తున్నారని ప్రజలు వాపోయారు. క్వారీలకు ప్రభుత్వ అనుమతులు లేకున్నా, అనుమతులు ఉన్నాయని, గతంలో క్వారీ యజమాని చెప్పడంతో గ్రామస్తులు గ్రావెల్‌ను తీసుకువెళ్లద్దని ఎన్నిసార్లు ప్రభుత్వ అధికారులు కోరుతున్నా, తమ బాధ ఎందుకు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శనివారం మైనింగ్ అధికారులతో క్వారీని పరిశీలించడానికి మైనింగ్ అధికారులు రావడంతో, ఒకసారి గ్రామస్తులు కొండ వద్దకు చేరుకొని సుమారుగా 2 గంటల పాటు అధికారులతో వాగ్వాదానికి దిగారు. ప్రభుత్వ పనుల కోసం గ్రావెల్‌ను తరలిస్తున్నారని, అందుకు ప్రజలు సహకరించాలని మైనింగ్ అధికారులు గ్రామస్తులను కోరారు. ఈ మేరకు గ్రామస్తులు, రైతులు మాట్లాడుతూ తమకు పూర్తిగా ఈ క్వారీలను బంద్ చేయాలని. లేకపోతే పెద్ద ఎత్తున రోడ్లెక్కుతామని ఖరాఖండిగా, తెగేసి చెప్పారు. గతంలో తమ గ్రామం పక్కన క్వారీ పేలి 12 మంది ప్రాణాలు కోల్పోయారని, గ్రామంలో చాలా ఇండ్లు దెబ్బతిని, పడిపోయాయని, అటు పొలాలకి పోయేవారికి సైతం ప్రమాదం ఉంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్వారీని పూర్తిగా నిలుపుదల చేయాలని గ్రామస్తులు ముక్తకంఠంతో చెప్పారు.

సీపీఐ 24వ జిల్లా మహాసభలు జయప్రదం చేయండి : బి.గిడ్డయ్య

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ఆగస్టు 9, 10, 11 తేదీల్లో కర్నూలులో జరిగే సీపీఐ 24వ జిల్లా మహాసభలో విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య పిలుపునిచ్చారు. శనివారం నగరంలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు జనసేవాదళ్ క్యాంప్ కార్యక్రమం ప్రారంభ సందర్భంగా అరుణ ప్రతాక ఆవిష్కరణ కార్యక్రమనికి ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. ఆహ్వాన సంఘం అధ్యక్షులు కె.జగన్నాథం అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర మొదటి రాజధాని కర్నూలు నగరంలో భారత కమ్యూనిస్టు పార్టీ 24 మహాసభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ మహాసభలు మొదటి రోజు వేలాది మందితో ర్యాలీ బహిరంగ సభ, 10,11, తేదీల్లో పున్నమి హెూటల్లో ప్రతినిధుల మహాసభ నిర్వహించడం నిర్వహించడం జరుగుతుందన్నారు. మహాసభల ర్యాలీలో జనసేవా దళ్ రెడ్ షర్ట్స్ ర్యాలీలో ముందు భాగాన ఉండడంతోపాటు జనసేవ దళ్ క్యాంపులు నేడు సమాజంలో పెరిగిపోతున్న మతోన్మాదాన్ని నివారించడానికి, శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవడం తోపాటు, నిత్య జీవితంలో క్రమశిక్షణతో ఎదగడానికి జనసేవా దళ్ ఎంత ఉపయోగపడుతుందన్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు సహాయక చర్యల్లో పాల్గొన్నందుకు జనసేవ దళ్ కార్యకర్తలు ముందుండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పూర్వపు ఉమ్మడి జిల్లా కార్యదర్శి భీమ లింగప్ప, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లెనిన్ బాబు, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మునెప్ప, జిల్లా కార్యవర్గ సభ్యులు నబీరసూల్, చంద్రశేఖర్, కారుమంచి, విరుపాక్షి, జనసేవ దళ్ ఇన్‌స్పెక్టర్ మురళీ, సీపీఐ జిల్లా సమితి సభ్యులు రవి మోహన్, కృష్ణ, రామాంజనేయులు, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి నాగరాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సోమన్న, షాపీర్ భాష, ఏఐవైఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ రాజీవ్, రమేష్, హనుమేష్, బిసన్న, ఏఐఎస్ఎఫ్ శరత్ కుమార్, రంగస్వామి, వీరేసు, శ్రీకాంత్, థామస్, నగర అధ్యక్ష కార్యదర్శులు అభిషేక్, అశోక్, ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు నాగరాజు, నాయకులు అఖిల్, రవి కళాకర్ తదితరులు పాల్గొన్నారు,

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత : జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే అందరూ ఆరోగ్యంగా ఉంటారని, పర్యావరణాన్ని కలుషితం చేసే ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలనీ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, నేడు మనం తీసుకునే చర్యలు రేపటి తరాల ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. శనివారం జిల్లాలోని సబ్ డివిజన్‌లు, పోలీసు హెడ్ క్వార్టర్స్, సర్కిల్ పోలీస్ స్టేషనులు, పోలీస్ స్టేషన్లలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్య క్రమంలో జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. పోలీసు స్టేషన్ లోపల, ఆవరణలలోనూ పరిసరాలను పరిశుభ్రం చేశారు. పిచ్చి మొక్కలను తొలగించారు. డీఎస్పీ స్థాయి అధికారులు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

ఉద్యానవనాల అభివృద్ధికి ప్రతిపాదనలు రూపొందించండి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : నగర పరిధిలో ఉన్న ఉద్యానవనాల అభివృద్ధికి ప్రతిపాదనలను రూపొందించాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. శనివారం ఎల్ఐసీ ఎంప్లాయిస్ కాలనీ, మున్సిపల్ ఎంప్లాయిస్ కాలనీ, వీనస్ కాలనీ, ప్రేమ్ నగర్ ప్రాంతాల పార్కులను కమిషనర్ అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రాధాన్యత క్రమంలో పార్కుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని, ప్రతి పార్కులో కనీస సౌకర్యాలు ఉండేలా చూడాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ప్రతి పార్కులో పచ్చదనం పెంపొందించాలని సూచించారు. కార్యక్రమంలో హార్టికల్చర్ ఏడీ విజయలక్ష్మి, డిఈఈ గంగాధర్, ట్రైనీ ఏఈ మనోజ్ పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర- చిప్పగిరి: మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలు నాశనం చేసుకోవద్దని ఫాతిమా ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లాస్య, హెడ్ కానిస్టేబుల్ సుబ్రహ్మణ్యం పాఠశాల విద్యార్థి విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం స్థానిక ఫాతిమా ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు పాఠశాల కరస్పాండెంట్ రోస్లిని ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ర్యాగింగ్, మత్తు పదార్థాల వాడకంపై ఎప్పటికప్పుడు జాగ్రత్తగా ఉండాలన్నారు. విద్యార్థి దశలో మంచి నడివడికలు ఉన్నప్పుడే ఉన్నత విద్యను అభ్యసిస్తారని, విద్యార్థులు ఎలాంటి వ్యసనాలకు బానిస కాకుండా భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అందుకోవాలని అన్నారు.

టెంకాయల వేలంపాట రూ. 2.70 లక్షలు

విశాలాంధ్ర - ఆస్పరి : మండల పరిధిలోనే తంగరడోన గ్రామంలో కొలిచేవారికి కొంగుబంగారంగా విరాజిల్లుతున్న శ్రీ చింతల ముని నల్లారెడ్డి స్వాముల వారి దశమి ఉత్సవాలను పురస్కరించుకొని నిర్వహించిన టెంకాయల వేలంపాటను రూ.2.70 లక్షలకు ఆదోని పట్టణానికి చెందిన రాంబాబు వేలం పాట పాడి దక్కించుకున్నాడు. శనివారం స్థానిక చింతల మునిస్వామి దేవాలయం ఆవరణంలో ఆలయ ధర్మకర్త పార్వతి, గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో ఈ వేలం పాటలను నిర్వహించారు. ఈ వేలంపాటలో ఐదు మంది వేలం పాటదారులు పాల్గొన్నారు. ఫోటో పోటీగా జరిగిన వేలం పాటలో ఆదోని పట్టణానికి చెందిన రాంబాబు రూ. 2.70 లక్షలకు వేలం పాట పాడి దక్కించుకున్నారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం లక్ష తొమ్మిది వేలు దేవాలయానికి ఆదాయం సమకూరినట్లు ఆలయ ధర్మ కర్త పార్వతి అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ విఆర్ఓ సీతారామి రెడ్డి, సర్పంచ్ శంకరమ్మ, మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ వెంకన్న, ఎంపీటీసీ నరసన్న గ్రామ పెద్దలు పులికొండ, రంగన్న, మాబు, కృష్ణమూర్తి, రంగరెడ్డి, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా వేసిన ఒడ్డును తొలగించాలి

విశాలాంధ్ర - ఆదోని రూరల్: మండలంలోని చిన్న హరివాణం గ్రామంలో వెంకట్ రెడ్డి అక్రమంగా వేసిన ఒడ్డును తక్షణమే తొలగించాలని సీపీఐ మండల కార్యదర్శి కల్లుబావి రాజు డిమాండ్ చేశారు. ఆదివారం గ్రామస్తులతో కలిసి సబ్ కలెక్టర్, తహసీల్దార్‌లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి కల్లుబావి రాజు, ఏపీ కౌల్ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణలు మాట్లాడుతూ 200 ఎకరాల నుంచి వర్షపు నీరు, గ్రామం నుంచి వచ్చే డ్రైనేజీ నీళ్లు, వర్షపు నీళ్ళు, పిల్ల కాలువ నుంచి వచ్చే నీళ్ళు వెళ్లే దారికి అడ్డంగా తన పొలమంటూ ఒడ్డు వేసి అడ్డగించడం ఎంతవరకు సమంజసం అని ఆగ్రహ వ్యక్తం చేశారు. సుదీర్ఘ 70 ఏళ్ల నుండి నీళ్ళు వెళ్లే దారికి అడ్డంగా ఒడ్డువేసి ఎక్కడికి అక్కడ నీళ్లు నిలిచిపోయే విధంగా చేసిన వెంకటరెడ్డిపై చర్యలు తీసుకోవాలన్నారు. నీళ్లు ఎక్కడికక్కడ నిలిచిపోవాడంతో గ్రామంలోకి నీళ్లు రావడం, పంట పొలాలు నీటి మునగడం జరుగుతుందన్నారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి ఒడ్డును తొలగించి న్యాయం చేయాలని కోరారు. కార్య క్రమంలో ఏపీ కౌల్ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, రైతు సంఘము మండల కార్యదర్శి ఎల్లప్ప, బీకేఎంయూ మండల అధ్యక్షుడు కొత్తూరు గంగన్న, చిన్న హరివాణం గ్రామ రైతులు చిన్న ఉచ్చప్ప, నాగేష్, సిరుగుప్ప హనుమంతు, వందవాలు చిన్న నరసప్ప, పెద్ద పేర్ల సాబ్, ఉరుకుంద, తాతయ్య, హనుమంతు, మల్లయ్య, కరెంటు ఈరన్న, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరిస్తాం

విశాలాంధ్ర-గూడూరు: మండలంలో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరిస్తామని మండల కన్వీనర్ జె.సురేష్ అన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా స్థానిక టీడీపీ నేతలతో కలిసి ఆయన పొన్నకారు గ్రామంలో పర్యటించి ఇంటింటా తిరిగి సంక్షేమ పథకాల అమలుపై ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ డీసీసీబీ చైర్మన్ డి.విష్ణువర్ధన్ రెడ్డి, ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ఆధ్వర్యంలో ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిని వేగవంతం చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని, భవిష్యత్తులో మెరుగ్గా పాలన అందించి ప్రజల సంక్షేమం కోసం పాటుపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు, బూత్ ఇంచార్జిలు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం

విశాలాంధ్ర - దేవనకొండ : రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ ప్రజలతో మమేకమయ్యేలా సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం మండలంలోని తెర్నేకల్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్టీ నాయకులు కప్పట్రాళ్ల మల్లికార్జున, క్లస్టర్ ఇంచార్జీలు బండి గింజల రంగన్న, వెంకటస్వామి గౌడ్ హాజరయ్యారు. వారు కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి చర్యలు ప్రజలకు వివరిస్తూ, గ్రామస్తుల సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చిన్న వెంకప్ప, పరమాల నాగేష్, చిన్న రాముడు, కోలంట్ల తిమ్మప్ప, చిన్న వెంకట్రాముడు, చింతా మధుసూదన్, శ్రీరాములు, భాస్కర్, ఐ-టీడీపీ రామాంజనేయులు, మురళి తదితరులు పాల్గొన్నారు.

ట్రేడ్ బకాయిలను చెల్లించకపోతే దుకాణం సీజ్

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : నగరంలో ఉన్న వాణిజ్య సముదాయాల దుకాణదారులు తమ ట్రేడ్ లైసెన్స్ బకాయిలను తక్షణమే చెల్లించకపోతే దుకాణాలను సీజ్ చేస్తామని నగరపాలక పారిశుధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు హెచ్చరించారు. శనివారం ఆయన ఖడక్‌పుర, అంబేద్కర్ సర్కిల్ తదితర ప్రాంతాల్లో ట్రేడ్ లైసెన్స్ మొండి బకాయిల దుకాణదారులను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నగరపాలక సంస్థకు పన్నులే కీలకమని, వాటిని దుకాణదారులు సకాలంలో చెల్లించి, నగరాభివృద్ధికి సహకరించాలని కోరారు. గత నాలుగు రోజులుగా నగర వ్యాప్తంగా ట్రేడ్ లైసెన్స్ బకాయిల వసూళ్లకు ప్రత్యేక యాక్షన్ ప్లాన్ అమలు చేస్తున్నామని, ప్రతి సచివాలయ పరిధిలో ప్రత్యేక బృందాలతో బకాయిలను వసూలు చేస్తున్నట్లు నాగరాజు తెలిపారు. కార్యక్రమంలో తనిఖీదారులు జిలానీ, మునిస్వామి, హుస్సేన్, లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ఆటోలు నడపాలి

విశాలాంధ్ర - ఆదోని క్రైం: పట్టణంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ఆటోలను నడపాలని ట్రాఫిక్ సీఐ గంటా సుబ్బారావు సూచించారు. శనివారం ఆటోవాలాలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పట్టణంలో ప్రతిరోజు వేలాది ఆటోలు తిరుగుతున్నాయని ప్రధాన రహదారులలో ఎక్కడబడితే అక్కడ ఆపి ప్రయాణికులను ఎక్కించుకోవడం వలన ట్రాఫిక్ సమస్య తలెత్తుతుందని, ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా ఆటోవాలాలు పోలీసులకు, ప్రజలకు సహకరించాలని అన్నారు. ఏఎస్ఐ లక్ష్మన్న, కానిస్టేబుల్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ కార్యదర్శిగా ఆంజనేయులు

విశాలాంధ్ర- చిప్పగిరి: మండల పరిధిలోని బంటనహాలు రెవెన్యూ కార్యదర్శిగా దండు ఆంజనేయులు శనివారం బాధ్యతలు చేపట్టారు. బంటనహాల్ రెవెన్యూ కార్యదర్శిగా విధులు నిర్వర్తిస్తున్న మీనా బదిలీపై వెళ్లడంతో, మండల పరిధిలోని దేగలహాల్ రెవెన్యూ కార్యదర్శిగా విధులు నిర్వర్తిస్తున్న ఆంజనేయులుకు బంటన హాలు రెవెన్యూ కార్యదర్శిగా అదనపు బాధ్యతలను అప్పగించడం జరిగిందన్నారు.

చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - కోడుమూరు : చేనేత రంగంలోని కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాధవస్వామి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ భాషను కోరారు. శనివారం ఆయన కోడుమూరు పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో జరిగిన స్వర్ణాంధ్ర- స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో భాగంగా ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్‌ను కలిసి చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాధవస్వామి మాట్లాడుతూ చేనేత కార్మికుల సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీరాములు, కార్యదర్శులు మహబూబ్ బాషా, శంకర్,లోక్నాథ్, కళ్యాణి పాల్గొన్నారు.

సైనిక్ క్యాంపులో పుల్లయ్య కాలేజీ విద్యార్థి ప్రతిభ

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: ఈనెల 7 నుండి 16వ తేదీ వరకు అనంతపూర్‌లో జరిగిన ఇంటర్ గ్రూప్ తాల్ సైనిక్ పోటీలలో జి.పుల్లయ్య ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి బి.సుశాంత్, ఈసీఈ పాల్గొని, టెంట్ పిచ్చింగ్, అబ్సికల్ ట్రైనింగ్‌లో తన నైపుణ్యాన్ని ప్రదర్శించి, బంగారు పతకం సాధించాడు. ఈ సందర్భంగా రవీంద్ర విద్యా సంస్థల చైర్మన్ జీవీఎం మోహన్ కుమార్ సుశాంత్‌ని అభినందించారు. మోహన్ కుమార్ మాట్లాడుతూ ఎన్సీసీ వల్ల క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, దేశభక్తి, సామాజిక బాధ్యత వంటి విలువలను పెంపొందిస్తుందన్నారు. కళాశాలలో ఎన్సీసీ ప్రారంభించిన అతి తక్కువ కాలంలోనే విద్యార్థులు తమ ప్రతిభను చాటి ఇలా పథకాలు సాధించడం తనకెంతో సంతోషంగా ఉందని తెలిపారు. రిపబ్లిక్ పెరేడ్లో కళాశాల తరపున పాల్గొన్న ధరణి కుమార్‌కు ఎన్సీసీ కమాండర్ ఇటీవల అందజేసిన జ్ఞాపికను బహికరించి, ఇరువురిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి శ్రీనివాసరావు, డీన్ అడ్మిన్ డాక్టర్ ఎం గిరిధర్ కుమార్ డీన్ స్టూడెంట్ అఫైర్స్ జీ శశికుమార్ మరియు ఏఎన్ఓ ఎన్ సి సి,అసిస్టెంట్ ప్రొఫెసర్ మధు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - దేవనకొండ: జిల్లా 24వ మహాసభలు ఆగస్టు 9, 10, 11 తేదీల్లో కర్నూలు నగరంలో పెద్ద ఎత్తున జరుగుతున్న సందర్భంగా ఈ మహాసభలకు వందలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.మద్దిలేటి శెట్టి, సీపీఐ మండల కార్యదర్శి ఎం.నరసరావులు తెలిపారు. శనివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో జిల్లా మహాసభలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూలు జిల్లా నిత్యం కరువు కాటకాలతో సతమతమవుతుందన్నారు. ఈ జిల్లా నిత్యం సమస్యలతో విలయతాండవం చేస్తుందని, ఉపాధి దొరకక నిత్యం ప్రజలు ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లే దుస్థితి కొనసాగుతుందన్నారు. ఈ ప్రాంతంలో ఉన్న ప్రజాప్రతినిధులు ఎన్నికై వివిధ ఉన్నతమైన హెూదాల్లో పని చేసినప్పటికీ అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం మండల గౌరవ అధ్యక్షులు వై.కండప్ప, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు సి.కృష్ణ, సీపీఐ మండల నాయకులు వీరంజి, ప్రసాద్, నాగన్న, అనుమప్ప, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి ఎం.రామాంజి, ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి కె.భాస్కర్, ప్రజా సంఘాల నాయకులు వీరస్వామి, సుబ్బయ్య శెట్టి, అబ్బాస్, మహబూబ్ బాషా, శంకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సీపీ 24వ జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర - కోడుమూరు : ప్లాస్టిక్ నుంచి భూమిని, పర్యావరణాన్ని కాపాడుకుందామని, ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధిద్దామని జిల్లా ఇన్చార్జి ఆఫీసర్, రవాణా, రోడ్లు భవనాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే అన్నారు. ప్లాస్టిక్ వాడకం కారణంగా భూమిలో ప్లాస్టిక్ వ్యర్థాలు పెరిగిపోయి మానవాళి మనగడకు ముప్పు వాటిల్లుతుందని, ప్లాస్టిక్ నిషేధానికి సహకరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ప్రజలను కోరారు. శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కోడుమూరులో ప్లాస్టిక్ కాలుష్యానికి అంతం అనే నినాదంతో జిల్లా, మండల స్థాయి అధికారులు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా స్పెషల్ ఆఫీసర్, రవాణా, రోడ్లు భవనాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషాలతో పాటు ఆర్‌ఓ కిదారి సందీప్ కుమార్, జెడ్పీ సీఈఓ నాసరరెడ్డి, డీపీవో జి.భాస్కర్ తదితరులు హాజరయ్యారు. పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద నుంచి ఎంపిడిఓ కార్యాలయం వరకు ప్లాస్టిక్ కాలుష్యానికి అంతం అనే నినాదంతో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎంపిడిఓ కార్యాలయం ప్రాంగణంలోని సభా వేదిక వద్దకు చేరుకున్నారు. అక్కడ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అధికారుల ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రెటరీ మాట్లాడుతూ స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ కాలుష్యానికి అంతం అనే నినాదంతో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించే విధంగా ప్రజలలో అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాల గురించి వివరించారు. అనంతరం ప్రజలతో స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞను చేయించారు. జిల్లా స్పెషల్ ఆఫీసర్, రవాణా, రోడ్లు భవనాల శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ, జిల్లా కలెక్టర్‌లు గ్రామ పంచాయితీ క్లాప్ మిత్రలను పూలమాలలు వేసి, శాలువాలు కప్పి సన్మానం చేశారు. సమావేశంలో డీపీఓ భాస్కర్, కోడుమూరు తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీఓ రాముడు, ఏవో రవిప్రకాష్ గౌడ్, ఏపీవో మోదిన్ భాష, ఏపిఎం జి సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిషేదిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుకుందాం

టీడీపీ నాయకుడుడిపై వైసీపీ కార్పొరేటర్ హత్యాయత్నం

విశాలాంధ్ర - కర్నూలు : నగరంలోని పదో వార్డు వైసీపీ కార్పొరేటర్ యూనుస్ తనపై కత్తితో పొడిచి హత్యాయత్నం చేసినట్లు పదో వార్డు టీడీపీ ఇంచార్జీ మెహబూబ్‌ఖాన్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం దర్వేష్ ఖాద్రి మసీదు వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. గురువారం రాత్రి బైక్‌పై ఇంటికి వెళుతుండగా ఖడక్‌పుర ప్రాంతంలో కత్తి, ఇనుపరాడ్లతో తనపై దాడిచేసినట్లు ఆయన చెప్పారు. ఈ దాడిలో కార్పొరేటర్ యూనుస్‌తో పాటు జావాద్ ఉన్నారన్నారు. వెంటనే స్థానికులు రావడంతో అక్కడి నుండి వారు పారిపోయారన్నారు. లేదంటే తనను చంపేసేవారన్నారు. దీనిపై తన తరుపున ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఏడాది పాలనలో సీఎం చంద్రబాబు నాయుడు చేసిన సంక్షేమం, అభివృద్ధిని తాను వార్డులో తిరుగుతూ ప్రజలకు తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు. వార్డుల్లో వేలాదిగా దొంగ ఓట్లు ఉన్నాయన్నారు. ఎన్నోఏళ్లుగా యూనుస్ వర్గం వార్డులో దొంగ ఓట్లు చేర్చారన్నారు. వీటన్నింటినీ తాను వెలికితీస్తున్నానని, దీన్ని జీర్ణించుకోలేకనే కార్పొరేటర్ తనపై దాడులు చేస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి వ్యక్తులకు మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి మద్దతు తెలుపుతున్నారన్నారు. ఎవరెన్ని విధాలుగా దాడులు చేసినా తాను మాత్రం టీడీపీ, మంత్రి టీజీ భరత్‌వైపే ఉంటానన్నారు. అనంతరం టీడీపీ నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్, రాష్ట్ర నాయకులు, రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు మన్సూర్ అలీఖాన్, కార్పొరేటర్ పరమేష్ మాట్లాడుతూ టీడీపీ నాయకులు మెహబూబ్ ఖాన్‌పై జరిగిన ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.

నాలుగో లిఫ్ట్ నుండి హంద్రీనీవా కాల్వకు నీరు విడుదల

విశాలాంధ్ర - క్రిష్ణగిరి: క్రిష్ణగిరి నాలుగో పంపింగ్ స్టేషన్ నుండి పత్తికొండ మార్కెట్ యార్డ్ చైర్మన్ నబిసాహెబ్, టీడీపీ మండల అధ్యక్షుడు మర్రి శ్రీరాములు, ఎజిక్యూటివ్ ఇంజనీరు వరప్రసాద్, డీఈ చెన్నయ్య బటన్ నొక్కి హంద్రీనీవా కాలువకు సాగు నీరు విడుదల చేశారు. ఈనెల 17న మన రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు మల్యాల ఒకటో పంపింగ్ స్టేషన్ నుంచి హంద్రీనీవా కాల్వకు సాగు నీరు విడుదలచేయగా, శనివారం క్రిష్ణగిరి పంపింగ్ స్టేషన్‌కు చేరుకున్నాయి. 5, 6, 7 పంపింగ్ స్టేషన్‌ల నుండి నీరు విడుదల చేసి క్రిష్ణగిరి, పందికోన రిజర్వాయర్లను నింపి, ఛానల్ కాలువలకు రైతులకు సాగు నీరు అందిస్తామన్నారు. హంద్రీనీవా కాలువ ద్వారా 68 చెరువులకు నీళ్లు నింపుతామని వారు తెలిపారు. అనంతపురం జిల్లా జీడిమెట్ల ఎనిమిదవ పంపింగ్ స్టేషన్ వరకు ఫస్ట్ ఫేస్ 244 కిలోమీటర్ల మేరా నీళు వెళ్తున్నట్లు వారు తెలిపారు. దీంతో రైతులు, ప్రజలు, పశువుల కాపర్లు, హంద్రీనీవా కాలువలోకి దిగకుండా జాగ్రత్తగా ఉండాలని వారు తెలిపారు. టీడీపీ నాయకులు రఫీసాహెబ్, గురు స్వామి, దామోదర్ నాయుడు, శివరాముడు, రామాంజనేయులు, చక్రపాణి, పంపింగ్ లిఫ్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని పేదలకు పంచి, పట్టాలు ఇవ్వాలి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల పరిధిలోని కల్లుకుంట గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూమిని పేదలకు పంచి, పట్టాలు ఇవ్వాలని శనివారం సీపీఐ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు పరిపాలన అధికారి శివరాముడుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి వీరేష్ మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా కల్లుకుంట గ్రామంలోని ప్రభుత్వ భూమిని పేద రైతులకు ఇవ్వాలంటూ సీపీఐ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించడం జరిగిందన్నారు. దీంతో కలెక్టర్ స్పందించి విచారణకు ఆదేశించడం జరిగిందని, ఈ భూమి భూస్వామి లక్ష్మన్న పేరున ఉండేదన్నారు. భూస్వామికి ప్రభుత్వ భూమి చెల్లదని, పట్టాలు ఆన్‌లైన్‌లో పేరును తొలగించడం జరిగిందన్నారు. ఇప్పుడు జాయింట్ కలెక్టర్ కార్యాలయంలో ఆర్ఓఆర్ కేసు నడుస్తుందని తెలిపారు. వీలైనంత త్వరగా ఆర్ఓఆర్ కేసు పూర్తి చేసి, ప్రభుత్వ భూమిని పేదలకు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి తిక్కన్న, డోలు హనుమంతు పాల్గొన్నారు.

ఎరువుల డీలర్లు నిబంధనలు పాటించాలి: ఏవో

విశాలాంధ్ర-గూడూరు: పురుగు మందులు, ఎరువుల డీలర్లు నిబంధనలు ప్రకారం రైతులకు విక్రయాలు జరపాలని వ్యవసాయ అధికారి దస్తగిరి రెడ్డి డీలర్లకు సూచించారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత శనివారం మండల వ్యవసాయ కార్యాలయంలో డీలర్లతో వ్యవసాయ అధికారి దస్తగిరి రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రతి దుకాణం వద్ద కచ్చితంగా ధరల పట్టిక ప్రదర్శించాలన్నారు. ఎంఆర్పికే మందులను విక్రయించి రైతులకు రసీదును ఇవ్వాలని చెప్పారు. మండలంలోని అన్ని దుకాణాలను తనిఖీ చేస్తానని తెలిపారు. వ్యవసాయ మందులకు సంబంధించి స్టాక్ రిపోర్టుకు గ్రౌండ్ బ్యాలెన్స్ టాలి అవ్వాలని స్పష్టం చేశారు. పెస్టి సీడ్, ఫర్టిలైజరుకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.

ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దుదాం

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : కర్నూలును ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రజలంతా కలిసి రావాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం నగరపాలక కార్యాలయంలో ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ వస్తువుల ప్రదర్శన, ప్లాస్టిక్ వ్యర్థాలకు పునరుత్పాదక వస్తువుల అందజేత' కేంద్రాలను కమిషనర్ ప్రారంభించారు. అనంతరం సెల్ఫీ పాయింట్ పరిశీలించి, ఉద్యోగులచే కమిషనర్ స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నేల కాలుష్యంలో కీలక భూమిక పోషిస్తున్న ప్లాస్టిక్ సంచులు మానవాళికే కాకుండా మూగజీవాల ప్రాణాలకు సైతం ఎన్నో అనర్థాలను తెచ్చి పెడుతుందని, ఇవి పర్యావరణానికి పెను ఎంతో ముప్పని తెలిపారు. వీటి స్థానంలో ప్రత్యామ్నాయ వస్తు వుల వినియోగానికి ప్రజలు అలవాటు చేసు కోవాలని సూచించారు. పర్యావరణాన్ని కాపాడు కోవడంలో బాధ్యత కలిగిన ప్రతి పౌరుడు తన కర్తవ్యంగా భావించి జూట్ బ్యాగులను వినియోగించాలని, ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని కమిషనర్ ప్రజలను కోరారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, ఆర్ఓ జునైద్, కార్పొరేటర్ పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారుల హక్కులను కాపాడుకుందాం

విశాలాంధ్ర-పత్తికొండ: వినియోగదారుల హక్కులను కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా సివిల్ సప్లయ్ అధికారి రాజా రఘువీర్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ రాజగోపాల్ అన్నారు. పత్తికొండలో అన్ని శాఖల అధికారులతో విజిలెన్స్ టీం ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. పట్టణంలోని కర్నూలు రోడ్డులో ఉన్న పెట్రోల్ బంకును, కూరగాయల మార్కెట్ ను తనిఖీ చేయగా బిఆర్ఎస్ వెజిటబుల్ మార్కెట్లో సరైన నిబంధనలు పాటించని ఎలక్ట్రానిక్ కాటాను గుర్తించి, పాడైపోయిన కూరగాయలను 25 నుంచి 30 కేజీల కూరగాయలను పారవేశారు. షాపుపై కేసు నమోదు చేసి నోటీసులు జారీ చేశారు. మార్కెట్లో ఉన్న మిరపపొడి మిషన్ తనిఖీ చేసి ఫుడ్ సేఫ్టీ లైసెన్స్ లేకుండా, నాణ్యత పాటించకుండా మిషన్ నడుపుతున్న వ్యక్తిపై కేసు నమోదు చేసి నోటీసులు జారీ చేశారు. గుత్తి రహదారిలో ఉన్న లలిత ఫ్యామిలీ రెస్టారెంట్ తనిఖీ చేసి ఎలక్ట్రానిక్ కాటాను సీజ్ చేసి నోటీసులు అందజేశారు. ఆదోని రోడ్డులోని శ్రీరామ హాస్పిటల్‌ను తనిఖీ నిర్వహించి, ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ నిర్వహిస్తున్న ఆసుపత్రిలో అన్ని సదు పాయాలు సౌకర్యాలు సక్రమంగా ఉండేలా చూసుకోవాలన్నారు. ఎస్ఆర్ వాటర్ ప్లాంట్ ను తనిఖీ చేసి, వాటర్ ప్లాంట్ కు సంబంధించిన అనుమతి, ఫుడ్ సేఫ్టీ లైసెన్సులు, నియమ నిబంధనలు ప్రజలకు కనిపించే విధంగా బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. పత్తికొండ ఆర్డీవో భరత్ నాయక్, డిప్యూటీ డీఎంహెచ్ఓ రఘురామిరెడ్డి, తూనికలు కొలతల శాఖ అధికారులు శ్రీరాములు, శ్రీనివాసులు, గ్రామపంచాయతీ ఈవో నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

ప్రజల్ని మోసం చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

విశాలాంధ్ర - క్రిష్ణగిరి: ప్రజలను నమ్మించి మోసం చేస్తున్న చంద్రబాబును గద్దె దించాలని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి అన్నారు. శనివారం మండలం పరిధిలోని అమకతాడు గ్రామంలో బాబు షూరిటీ మోసం గ్యారెంటనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతిఇంటికి వెళ్లి ఏడాది పాలనలో చంద్రబాబు చేసిన మోసాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో సూపర్ సిక్స్ పథకాలకు అర్హత ఉండి నష్టపోయిన కుటుంబాలు మధుశేఖర్ కుటుంబానికి రూ.3,57,100, చంద్రశేఖర్ రెడ్డి కుటుంబానికి రూ.3,23,634, బూడిద శేఖర్ కుటుంబానికి రూ.2,27,634 నష్టం జరిగిందని, ఎంతోమందిని మోసం చేస్తున్నారని ఆమె అన్నారు. రాష్ట్ర ప్రజలను మోసం చేస్తూ పరిపాలిస్తున్న ముఖ్యమంత్రిని సూపర్ సిక్స్ పథకాలకు అర్హత ఉన్న ఇవ్వడం లేదు మోసం చేస్తూ రాష్ట్రాన్ని పాలిస్తున్న చంద్రబాబును కలిసికట్టుగా పోరాడి గద్దదించాలన్నారు. రానున్న ఎన్నికల్లో కూటమి ప్రభుత్వాన్ని ఓడించి, వైసిపిని గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వెంకటరామిరెడ్డి కన్వీనర్ వెంకటరాముడు, సర్పంచ్ బోయ సర్వేశ్వరి, మహేశ్వర్ రెడ్డి, సర్పంచ్ భర్త బాలు, నాగేశ్వర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, బూడిద శేఖర్, మధు తదితరులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ రీకాలింగ్‌పై వైసీపీ మండల విస్తృతస్థాయి సమావేశం

విశాలాంధ్ర - గోనెగండ్ల : మండల కేంద్రంలో బాష ఫంక్షన్ హాల్‌లో మండల విస్తృత స్థాయి సమావేశంలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ అనే బాబు మేనిఫెస్టో రీకాలింగ్ కార్యక్రమాన్ని వైసీపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మిగనూరు నియోజకవర్గ సమన్వయకర్త బుట్ట రేణుకా, నీలకంఠ, హాజరు అయ్యారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత మాజీ ఎంపీపీ కె.వి.కృష్ణ రెడ్డి, వహించారు. ఈ సందర్భంగా బుట్టా రేణుక మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేసే పరిపాలనకు గతంలో వైసీపీ పరిపాలనలో జగన్మోహన్ రెడ్డి చేసిన పరిపాలనకు తేడా ప్రజలకు వివరించాలని, ఎన్నికల ముందు అధికారం కోసం చంద్రబాబు అనేక హామీలు ఇచ్చారు, కాని ఇప్పుడు ఏడాది గడిచినా వాటిని అమలు చేయలేదన్నారు. దీంతో ఆయనను నమ్మి ఓట్లేసిన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ప్రజలను మాయమాటలతో మోసం చేయడంలో మోసకారి చంద్రబాబు దిట్ట అని, ఈ విషయాలన్నీ ప్రతి గ్రామంలో వైసీపీ కార్యకర్తలు నాయకులు ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించాలన్నారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండ గట్టాలని అని వైసీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బాబు ష్యూరిటీ-మోసం గ్యారెంటీ కార్యక్రమం గురించి ప్రజలకు వివరించాలని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన బ్రోచర్లోని క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే చంద్రబాబు మోసాలు తేటతెల్లమవుతాయన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వాన్ని నిలదీసే విధంగా ప్రజలకు ప్రతి కార్యకర్త అవగాహన కల్పించి వైసీపీ కార్యకర్తలు ప్రతి ఒక్కరు గడపగడపకు తిరిగి వైసిపి బలోపేతం చేసి రానన్న ఎన్నికల్లో వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత మనదేనన్నారు. రీకాల్ చంద్రబాబు మేనిఫెస్టో గురించి క్లుప్తంగా వివరించి ప్రతి గడపకు చంద్రబాబు నాయుడు చేసిన మోసాలను వివరించాలని, ప్రతి గ్రామాలలో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడానికి కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్ర నాయకులు అల్వాల ప్రమోద్ రెడ్డి,కాశి విశ్వనాథ రెడ్డి, జిల్లా నాయకులు టి.నాగేష్ నాయుడు, టి.కె.బందే నవాజ్, బి.దొర బాబు నాయుడు, నియోజవర్గ స్థాయి నాయకులు టి.మురళి నాయుడు, నజీర్ అహ్మద్, జె.మల్లికార్జున్ రెడ్డి, గంజిహల్లి బందే నవాజ్, పద్మనాభం, శివరాముడు, బైలుప్పుల శివ భూషణ్ రెడ్డి, అగ్రహారం నాగిరెడ్డి, మండల స్థాయి నాయకులు భాస్కర్ రెడ్డి, మన్సూరు, లోకనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : కల్లూరు అర్బన్ పరిధిలో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను చేపడుతున్నామని పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి అన్నారు. శనివారం 19, 20, 21వ వార్డుల్లో రూ.1.42 కోట్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు. ఎస్‌క్యాప్ నిధులతో 19వ వార్డులో రూ.10 లక్షలతో మారుతి నగర్ పార్కు అభివృద్ధికి, 20వ వార్డులో రూ.35 లక్షలతో దామోదరం సంజీవయ్య కూడలి నుండి కేంద్రీయ విశ్వవిద్యాలయం వరకు ఇరువైపులా బండ్‌పై రహదారి నిర్మాణం, 21వ వార్డులో రూ.15 లక్షలతో కిసాన్ నగర్ పార్కులో పచ్చదనం పెంపు పనులకు, సాధారణ నిధులతో 21వ వార్డులో రూ.49.90 లక్షలతో నంద్యాల రోడ్డు నుండి దిన్నేదేవరపాడు రోడ్డు వరకు బిటి రోడ్డు నిర్మాణానికి, 20, 21వ వార్డుల్లో శ్రీలక్ష్మి నగర్ నందు రూ.32 లక్షలతో సీసీ డ్రైన్ నిర్మాణానికి ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి శంకుస్థాపనలు చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, డిఈఈలు నరేష్, గిరిరాజ్, ఏఈ జనార్ధన్, ఖాసిం వలి, తదితరులు పాల్గొన్నారు.

క్షయ వ్యాధి ప్రజలు పట్ల ప్రవర్తన ఉండాలి

విశాలాంధ్ర - క్రిష్ణగిరి: క్షయ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ వరప్రసాద్ అన్నారు. శనివారం మండల పరిధిలోని చిట్యాల గ్రామంలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ రాజేశ్వర్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ వరప్రసాద్ మాట్లాడుతూ టీబీ ముక్త్ భారత్ అభియాన్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహిస్తున్నారు. గ్రామాల్లో ఎవరికైనా రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, రాత్రి పూట చెమటలు, బరువు తగ్గిపోవడం,60 ఏళ్ళు పైబడిన వారు, పొగ త్రాగువారు, మద్యం సేవించు వారు, పౌష్టిక ఆహార లోపం ఉన్న వారికి అందరికి టీబీ గళ్ళ పరీక్షలు, స్కానింగ్‌లు చేయించాలన్నారు. నిరుపేద టీబీ రోగులకు గ్రామ స్థాయిలో దాతల సహకారంతో ప్రతి నెల పౌష్టికాహారం అందచేయాలన్నారు. ఎంపీహెచ్ఈఓ గజేంద్ర రెడ్డి, సీహెచ్ఓ స్వప్న, టీబీ సూపర్వైజర్ వెంకటేశ్వర్లు, ల్యాబ్ సూపర్ రామమహేష్, సంచార చికిత్స సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధిలో బాబుకు సరిలేరు

విశాలాంధ్ర - హొళగుంద: రాష్ట్ర అభివృద్ధిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఎవ్వరూ సరిలేరని ఆలూరు నియోజకవర్గం టీడీపీ ఇంచార్జీ బి.వీరభద్ర గౌడ అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం సందర్భంగా శనివారం బస్టాండ్, బీసీ కాలనీ, జంగాల కాలనీ, ఈబిసీ కాలనీలో ఇంటింటా తిరిగి ప్రజలకు కరపత్రాలను అందించారు. బాబు పాలనలో పింఛన్ అందుతుందా లేదా సంతృప్తిగా ఉన్నారా లేదా అంటూ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గుంతలులేని రోడ్లుగా నిర్మించామని, సబ్సిడీ విద్యుత్ రైతులకు అందించి ఆదుకున్నామని, పోలవరం ప్రాజెక్టు, అమరావతి రాజధాని నిర్మాణం ముఖ్యమంత్రి చేపట్టి రాష్ట్ర చరిత్రలో నిలిచారని స్పష్టం చేశారు. కార్యక్రమంలో టీడీపీ యువ నాయకులు బి.గిరి మల్లేష గౌడ, ప్రముఖ పారిశ్రామికవేత్తరాజా గౌడ, ఎల్ ఎల్లెల్సీ డీసీ చైర్మన్ మిక్కిలినేని వెంకట శివప్రసాద్, టీడీపీ నాయకులు శివ శంకర గౌడ, యు.కాడ సిద్ధప్ప, మురళి, పంపాపతి, సర్పంచ్ డీఎస్ హేశానుల్లా, తోక వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ శాఖలో స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్

విశాలాంధ్ర - బళ్లారి చౌరస్తా : స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల మూడో శనివారం ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలలో పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించాలన్న ప్రభుత్వం ఆదేశాల మేరకు విద్యుత్ శాఖలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ వారం అంతం-ప్లాస్టిక్ కాలుష్యం అనే కార్యక్రమంలో భాగంగా విద్యుత్ అధికారులతో జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎం.ఉమాపతి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు, సిబ్బందికి ఆయన పలు సూచనలు చేశారు. ప్లాస్టిక్ బాటిళ్ళు, ప్లేట్లు, సంచులు వంటివి వినియోగించద్దని ఎస్ఈ ఎం.ఉమాపతి ఉద్యోగులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (టెక్నికల్) పి.ఓబులేష్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ జే చిన్న రాఘవులు, సర్కిల్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మిగనూరులో స్వర్ణ ఆంధ్ర– స్వచ్ఛ ఆంధ్ర

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు టౌన్: ఆరోగ్యవంతమైన స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌గా ప్రోత్సహించడం కోసం ప్రతి నెల మూడో శనివారం స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర భాగంగాకర్నూలు జిల్లా, ఎమ్మిగనూరు పట్టణంలో శనివారం ఉదయం ఎమ్మిగనూరు పురపాలక సంఘము కమీషనర్ ఎన్.గంగిరెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది, వార్డు సచివాలయాల సిబ్బందితో కలసి పట్టణంలోని స్థానిక మున్సిపల్ కార్యాలయం నుండి సోమప్ప సర్కిల్ మీదుగా గాంధీ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ప్లాస్టిక్ వాడకం నిషేధం పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కమీషనర్ ఎన్ గంగిరెడ్డి మాట్లాడుతూ 120 మైక్రాన్స్ లోపు ఉండే సింగల్ యూస్ ప్లాస్టిక్ నే వాడాలని, లేదంటే దుకాణాలు సీజ్ చేసి, జరిమానా విధిస్తామని హెచ్చరించారు. డి.నీరజ, రాజు నాయక్, ఏఈ మదన్ కుమార్, శరత్ కుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు, మెప్మా సిబ్బంది, ఆర్పీలు, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

విశాలాంధ్ర - ఆస్పరి : నిషేధిత ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయడం అందరి బాధ్యతని తహసీల్దార్ రామేశ్వర రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే నష్టాలపై అవగాహన ర్యాలీ చేపట్టారు. ముందుగా స్థానిక ఎంపీడీవో కార్యాలయం నుండి బస్టాండ్ వరకు ర్యాలీగా వెళ్లి మానవహారంగా ఏర్పడి ప్లాస్టిక్ నిషేధం పై ప్లేకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ రామేశ్వర రెడ్డి మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం విచ్చలవిడిగా పెరగడంతో అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయాని పేర్కొన్నారు. ప్లాస్టిక్‌ను వాడకం వల్ల కేన్సర్ భారిన పడే అవకాశముందని, ప్లాస్టిక్ వ్యర్థాలు వల్ల భూమి, నీరు, గాలి, కాలుష్యం అవుతున్నాయని తెలిపారు. ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేడీసీసీ బ్యాంకు మాజీ డైరెక్టర్ మూలింటి రాఘవేంద్ర, రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ భీమేష్, వీఆర్వో అల్లా ప్రకాష్, పంచాయితీ కార్యదర్శి విజయ రాజు, తహసీల్దార్, ఎంపీడీవో, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

పచ్చదనాన్ని కాపాడండి

విశాలాంధ్ర- కర్నూలు ఎడ్యుకేషన్: పచ్చదనాన్ని కాపాడి పెంపొందించుకున్నప్పుడే పుడమిపై మానవాళి మనుగడ సాధ్యమవుతుందని రాయలసీమ యూనివర్సిటీ వైస్ ఛాన్సులర్ ఆచార్య వి. వెంకట బసవరావు అన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛదివస్‌లో భాగంగా రాయలసీమ విశ్వ విద్యాలయంలో పచ్చదనం పరిశుభ్రతా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతినెల మూడో శనివారాన్ని స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర దివస్ పాటించాలన్న రాష్ట్రప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు ఆయన వివరించారు. వర్సిటీ ఎన్ఎస్ఎస్ విభాగం సమన్వయంతో వర్సిటీ పాతలైబ్రరీ ఎదురుగా ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో వర్సిటీ అధికారులు మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని రిజిస్ట్రార్ డాక్టర్ బి.విజయ కుమార్ నాయుడు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ కాలేజీ ప్రిన్సిపాల్ ఆచార్య సి.వి.కృష్ణారెడ్డి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.నాగరాజు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ కె.వెంకటరత్నం, శివ ప్రసాదరెడ్డితోపాటు వివిధ విభాగాల ఆచార్యులు, అధ్యాపకులు, విద్యార్థులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

మంచినీటి సమస్యను పరిష్కరించండి

విశాలాంధ్ర - హొళగుంద: మండలంలో నెలకొన్న మంచినీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు మండల ఉపాధ్యక్షురాలు మహా వమ్మ, మల్లికార్జున, సంధ్యా భాయి, వెంకట్ రెడ్డి, డీఎస్ హే సానుల్లా డిమాండ్ చేశారు. ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఎంపీపీ తంబాకు నూర్జాన్ బీ అధ్యక్షతనలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశంలో ఎంఈఓ-2 కబీర్ విద్యాశాఖ పై వివరించగా ప్రజాప్రతి నిధులు అడ్డు తగిలి కేజీ బీవీ పాఠశాలల్లో సీట్లు అందక లింగదహళ్లివిద్యార్థులు పత్తి చేనులో పనిచే స్తున్నారని, వెంటనే విద్యార్థులకు పాఠశాలలో చేర్పించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ హాస్టల్, ప్రభుత్వ హాస్టల్‌ను మంజూరు చేయాలని కోరారు. గజ్జహళ్లిలో మరుగుదొడ్లకు ఉపాధ్యాయులు తాళం వేసి మరుగుదొడ్లను ఉపాధ్యాయులు ఉపయోగించుకుంటున్నారని విద్యార్థులు మలమూత్ర విసర్జన ఎక్కడ చేయాలని ఎంఈఓను ప్రశ్నించారు. హాస్టల్ సౌకర్యాలు లేక పోవడం వల్ల బడి ఈడు పిల్లలసంఖ్య పెరిగిందని ఆవేదన చెందారు. ఆర్డబ్ల్యుఎస్ ఏఈ రామ్ నీల మాట్లాడుతూ మంచినీటి సమస్య కోసం చర్యలు తీసుకుంటామని అన్నారు. సమ్మతి గిరి ఎస్ఎస్ ట్యాంక్ అతి చిన్నదిగా ఉన్నదని నెల వరకే పని చేస్తుంది అని అందువల్ల హొళగుంద ఎస్ ఎస్ ట్యాంక్ నుండి చిన్న హ్యాట, ఎల్లార్తి గ్రామాలకు కొత్తగా మంచినీటి పైప్ లైన్ నిర్మించి మంచినీటి సరఫరా చేయాలని సర్పంచ్ డి.ఎస్ హే సానుల్లా, కురువ చాముండేశ్వరి డిమాండ్ చేశారు. ఫిల్టర్ బెడ్లు దెబ్బతిన్నాయని నీరు ఫిల్టర్ కావడం లేదని వాపోయారు. హొళగుందకు 15 రోజులకు ఒకసారి నీరు సరఫరా అవుతున్నాయి ఇందుకు కాంట్రాక్టర్ నిర్లక్ష్యమే కారణమని అందువల్ల వెంటనే కాంట్రాక్టర్‌ను బదిలీ చేయాలని ప్రజాప్రతినిధు లు ఏఈపై ఆగ్రహించారు. ప్రజలకుమంచినీరు దొరకక ఉప్పునీటిని త్రాగుతున్నారని వేసవిలో ప్రజలు మంచి నీటి కోసం ఎన్నో అవస్థలు పడ్డారని ఎంపీపీ నూర్జహాన్ బీ ఆవేదన చెందారు. నేరనికి, కొత్తపేట, తాండ గ్రామంలో నీటి సమస్య తీవ్రంగా ఉన్నదని అధికారులు దృష్టికి ఎన్నోసార్లు తీసుకొచ్చిన సమస్య అలాగే ఉన్నదని ప్రజలకు ఏమి సమాధానం ఇవ్వాలేక ఊర్లో తిరగలేక పోతున్నామని ప్రజా ప్రతినిధులు ఆరోపించారు. హెబ్బటం చెరువు ద్వారా నీరు ఫిల్టర్ కాక కలుషిత నీటిని గ్రామాలకు సరఫరా చేస్తున్నారని ఇదెక్కడి న్యాయమని సర్పంచులు వాపోయారు. ఫుట్బాల్ చెడిపోతే 20రోజుల తర్వాత ఫుట్బాల్ అమర్చిన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని ఉపాధ్యక్షురాలు మహాదేవమ్మ అధికారులను కోరారు. ఎస్ ఎస్ ట్యాంకులో నీరుఅడుగంటి పోయాయని వెంటనే ఎల్ఎల్సీ కాలువ నీటిని పంపింగ్ చేసి ట్యాంకులను భర్తీ చేయాలని ప్రజాప్రతినిధులు కోరారు. సమావేశానికి సంబంధిత అధికారులు హాజరు కాకపోతే సమస్యలు ఎవరికి చెప్పుకోవాలని ఎంపిటిసిలు, సర్పంచులు అధికారులను నిలదీశారు. హొళగుందుధనాపూర్ రోడ్డు సమస్య మిగిలిపోయిందని, వెంటనే కొత్త రోడ్డు వేయాలని సమావేశంలో ఎన్నోసార్లు ప్రస్తావించిన ఫలితం లేకుండా పోయిందని సమావేశానికి అధికారులు రాకుండా తప్పించుకుని తిరుగుతున్నారని ప్రజాప్రతినిధులు విమర్శించారు. సమావేశానికి అధికారులు రాకపోతే ప్రజా సమస్యలు ఎలా తీరుతాయి అని మండలాభివృద్ధి ఏమి జరుగుతుందని అన్నారు. ఎంపీడీ ఓ విజయలలిత సమాధానమిస్తూ సమావేశానికి రాని అధికారులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రోడ్డు, ఉపాధ్యాయ, మంచినీటి సమస్య తీర్చడానికి కృషి చేస్తామని స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు కురువ బుజ్జమ్మ, ఎంపీపీ నూర్జహాన్ బీ, ఎంపీడీవో విజయ లలిత, డిప్యూటీ ఎంపీడీవో చక్రవర్తి, ఏఈలు యమునప్ప, గోపినాథ్ వర్మ, రామ్ లీలా, ఓబులమ్మ, వ్యవసాధికారి ఆనంద్, అంగన్వాడి సూపర్వైజర్ షీభ రాణి, మహేష్ గౌడ, ఏపీవో తిమ్మారెడ్డి,ఎంపీటీసీ సభ్యులు, సర్పంచు లు తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతి అని గంగవరం డిస్ట్రిబ్యూటర్ చైర్మన్ సత్యన్న గౌడ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని రాగిమాన్ దొడ్డి సమీపంలో ఉన్న గంగవరం డిస్ట్రిబ్యూటర్‌కు నీటి పారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పాండురంగయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, జలహారతి ఇచ్చి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో సకాలంలో వర్షాలు కురవడం శుభపరిణామమన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటినుంచి వర్షాలు సమృద్ధిగా కురుస్తున్నాయని తెలిపారు. ఎల్ఎల్సీ కాలువ కింద ఉన్న చివరి ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తామన్నారు. పంటలు బాగా పండి రైతులు సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ డివిజనల్ ఇంజనీర్ విద్యాసాగర్, జేఈ వరమేష్, వర్క్ఇన్‌స్పెక్టర్లు వెంకటేశ్వర్లు, సయ్యద్ బాబు, హెచ్.మురవణి, దొడ్డిమేకల, కంబదహాల్, జాలవాడి, బాపురం గ్రామాల రైతులు పాల్గొన్నారు.

రోబోటిక్ శస్త్ర చికిత్సలతో మెరుగైన ఫలితాలు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : భారతీయ వైద్య సంఘం నంద్యాల శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పిటల్ సహకారంతో మధుమణి ఆసుపత్రి సమావేశ భవనంలో యూరాలజీ, జీర్ణాశయ చికిత్సలలో ఆధునిక విధానాలు అన్న అంశంపై నంద్యాల ప్రాంత వైద్యులకు వైద్య సదస్సు నిర్వహించారు. నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు అధ్యక్షతన, కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్ నిర్వహణలో జరిగిన ఈ సదస్సులో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని సదస్సు ప్రారంభించారు. సదస్సులో యశోద హాస్పిటల్ సీనియర్ యూరాలజీ శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ గోపీచంద్ రోబోటిక్ శస్త్ర చికిత్స ప్రయోజనాలు అన్న అంశంపై ప్రసంగిస్తూ రోబోటిక్ శస్త్ర చికిత్స వలన మూత్రపిండాలు, మూత్రశయం, ప్రోస్టేట్ శస్త్ర చికిత్సలలో మరింత మెరుగైన నిర్దిష్ట ఫలితాలు సాధించడానికి అవకాశం ఏర్పడిందన్నారు. ఆసుపత్రిలో ఉండే సమయం తగ్గుతుందన్నారు. శస్త్ర చికిత్స నిపుణులు రోబోటిక్ యంత్రాన్ని సమన్వయం చేస్తారన్నారు. మలబద్ధకంపై అపోహలు అన్న అంశంపై యశోద ఆసుపత్రి ప్రముఖ జీర్ణాశయ వైద్య నిపుణులు డాక్టర్ చంద్రశేఖర రెడ్డి మాట్లాడుతూ క్రమబద్ధమైన ఆహారపు అలవాటు, ఆహారంలో తగిన మోతాదులో పీచుపదార్థాలు వాడడం ద్వారా మలబద్ధకం లేకుండా చూసుకోవచ్చన్నారు. మలబద్ధకం సమస్య ఎక్కువ కాలం కొనసాగినప్పుడు జీర్ణాశయ వ్యాధి నిపుణులను సంప్రదించడం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ విజయ భాస్కర్ రెడ్డి, వెల్ఫేర్ స్కీమ్ వైస్ చైర్మన్ డాక్టర్ అనిల్ కుమార్, నంద్యాల ఐఎంఏ మాజీ అధ్యక్షులు డాక్టర్ సహదేవుడు, ఎగ్జిక్యూటివ్ ప్రతినిధి అక్బర్ ప్రాంత వైద్యులు పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ సాగుపై అవగాహన అవసరం

విశాలాంధ్ర - శిరివెళ్ల : తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయాన్ని ఇచ్చి అంతర పంటల సాగుకు అనుకూలంగా నిలిచే ఆయిల్ ఫామ్ సాగువట్ల రైతులకు అవగాహన అవసరం అని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి నాగరాజు అన్నారు. మండల పరిధిలోని గుండంపాడు గ్రామంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యానవన శాఖ అధికారి మాట్లాడుతూ తుమ్మల ఆగ్రో ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ మెగా డ్రైవ్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని కొత్తగా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ సబ్సిడీ అంతర పంటలు సాగు, దిగుబడి, మార్కెట్ డ్రిప్ ఇరిగేషన్ సబ్సిడిల గురించి జిల్లా అధికారి రైతులకు తెలిపారు. బి.హరేంద్ర, ఉద్యానవన శాఖ అధికారులతో పాటు తుమ్మల ఆగ్రో ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆయిల్ ఫామ్ కంపెనీ డివిజనల్ మేనేజర్ బి.నాగ మద్దిలేటి, ఫీల్డ్ ఆఫీసర్ దస్తగిరి,మహేంద్ర డ్రిప్ కంపెనీ ప్రతినిధులు గ్రామ సర్పంచ్, రైతులు, గుండంపాడు గ్రామ ఉద్యానవన సహాయకురాలు సుధ పాల్గొన్నారు.

వైసీపీ రాష్ట్ర కార్యదర్శిగా భూమా కిషోర్ రెడ్డి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : రాష్ట్ర వైసీపీ కార్యదర్శిగా ఆళ్లగడ్డకు చెందిన ఆ పార్టీ నాయకులు భూమా కిషోర్ రెడ్డిని పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి నియమించారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో భూమా కిషోర్ రెడ్డి ముందంజలో ఉన్నారు. వైసీపీకి ఆయన చేస్తున్న సేవలను గుర్తించి రాష్ట్ర కార్యదర్శిగా నియమించారు. రాష్ట్ర కార్యదర్శిగా నియమించడం పట్ల వైసీపీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి భూమా కిషోర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ బలోపేతానికి తన శక్తి మేరా కృషి చేసి రాబోవు ఎన్నికల్లో పార్టీ గెలుపే దిశగా పని చేస్తామని హామీ ఇచ్చారు. భూమా కిషోర్ రెడ్డిని వైసీపీ రాష్ట్ర కార్యదర్శిగా నియమించడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

రోడ్లు భద్రత నియమాలపై అవగాహన

విశాలాంధ్ర - కోవెలకుంట్ల: పట్టణ పరిధిలోని ప్రగతి స్కూల్ నందు శనివారం విద్యార్థులకు రోడ్లు భద్రత నియమాల గురించి, శక్తి యాప్ గురించి విద్యార్థులు అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు ఎస్సై మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆళ్లగడ్డ డీఎస్పీ ప్రమోద్ ఆధ్వర్యంలో కోయిలకుంట్ల సర్కిల్ సీఐ హనుమంతు నాయక్, ఎస్సై మల్లికార్జున్ రెడ్డి శనివారం పట్టణంలోని టౌన్‌లో ప్రగతి స్కూల్ నందు విద్యార్థులకు శక్తి యాప్ గురించి, డయల్ 112 గూర్చి, సైబర్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 గురించి, చిన్నపిల్లల పట్ల జరిగే నేరాలపై మైనర్ డ్రైవింగ్ నడపడం వల్ల కలిగే దుష్పరిణామాలు, హెల్మెట్ వాడకం గురించి రోడ్డు భద్రత నియమాల గురించి మహిళలపై జరిగే నేరాలు గురించి పూర్తి అవగాహన కార్యక్రమం పిల్లలకు కల్పించడం జరిగింది ఆయన అన్నారు. ఈ సమావేశంలో కోయిలకుంట్ల ఎస్సై పి.మల్లికార్జునరెడ్డి, శక్తి యాప్ టీం ఏఎస్ఐ ఉమెన్ కానిస్టేబుల్ శంకరమ్మ పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వస్తువులను నిలి పేద్దాం

విశాలాంధ్ర - కర్నూలు వైద్యశాల: నగరంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో శనివారం ఉదయం స్వర్ణాంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చిట్టి నరసింహ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని అందులో సింగిల్ యూస్ ప్లాస్టిక్‌ని ఎట్టి పరిస్థితుల్లో వాడవద్దని, ఆరోగ్యానికి హానికరం ఆమె అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈనెల ప్రత్యేకంగా ప్లాస్టిక్ పొల్యూషన్‌ని అంతం చేద్దాం అంటూ ప్రకటించిన అంశం పై కర్నూల్ నగరంలోని మెడికల్ కాలేజీ యందు వివిధ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ లు డాక్టర్ సాయి సుధీర్, డాక్టర్ హరి చరణ్, డాక్టర్ రేణుక దేవి, డాక్టర్ సిందియా శుభప్రద ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అరుణ, ప్రొఫెసర్లు డా. మంజుల భాయ్,నాగ జ్యోతి, వివిధ విభాగాల అసోసియేట్, అసిస్టెంట్, పీజీ, యూజీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాండ్ర జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - నందికొట్కూరు : పేదల ఆశాజ్యోతి, ముచ్చుమర్రి ఎత్తిపోతల ప్రాజెక్ట్ పూర్తి ప్రదాత , సహన శీలి, స్నేహ శీలి నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇంచార్జి మాండ్ర శివానంద రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం నందికొట్కూరు మండలం అల్లూరులో వారి నివాసంలో మాండ్ర ఉమాదేవి సమక్షంలో ఘనంగా జన్మదిన వేడుకలను ప్రజలు, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, అభిమానులు నిర్వహించి తమ అభిమాన నేతకు కేక్‌లు కట్ చేసి మాండ్ర దంపతులను దుస్సాలువలుతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. భగవంతుని దీవెనలతో ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో, చక్కటి ఆరోగ్యంతో చల్లగా ఉండాలని వారు ఆకాంక్షించారు. నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య, ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్, నందికొట్కూరు సీఐ లు సుబ్రహ్మణ్యం, ప్రవీణ్ కుమార్ రెడ్డి నంద్యాల సీఐ సుధాకర్ రెడ్డి, ఆత్మకూరు సీఐ సురేష్ కుమార్ రెడ్డి పూల బొకేలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసులు, చంద్రశేఖర్ నాయక్, శివరాముడు, సుభద్ర, ఉమారాణి, ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం శర్మ, వ్యవసాయ కమిటీ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి, టీడీపీ నాయకులు మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, పలుచాని మహేశ్వర రెడ్డి, గుండ్రెడ్డి మోహన్ రెడ్డి, గిరిశ్వర్ రెడ్డి, నారపు రెడ్డి, లింగస్వామి గౌడ్, శివరామి రెడ్డి, కౌన్సిలర్లు చిన్నరాజు, జాకీర్ హుసేన్, ఎస్సై లు తిరుపాలు, సురేష్ బాబు, చంద్రశేఖర్, ఓబులేసు, లక్ష్మి నారాయణ, లు శుభాకాంక్షలు తెలిపారు.

టీడీపీ, వైసీపీ బద్ధశత్రువుల్లా డ్రామా

విశాలాంధ్ర - దేవనకొండ: రాష్ట్రంలో బద్ద శత్రువులుగా నటిస్తూ, కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్న టీడీపీ, వైసీపీలు ప్రజలను మోసం చేస్తున్నాయని సీపీఐ (ఎమ్మెల్) లిబరేషన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బంగారు రావు, జిల్లా కార్యదర్శి బందెల ఓబయ్య విమర్శించారు. పట్టణంలోని ఆర్ఆర్ ఫంక్షన్ హాల్‌లో పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగబద్ధ సంస్థలను అప్రతిష్టపాలు చేస్తోందని, ఎన్నికల సంఘం కూడా మోదీ చేతుల్లో పావుగా మారిందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలపై అనేక ఆంక్షలు, కోతలు విధించి ప్రజలకు న్యాయం జరగకుండా చేస్తున్నదన్నారు. సమావేశంలో జిల్లా నాయకులు నాగరాజు, వెంకటేశ్వర్లు, మునుస్వామి తదితరులు పాల్గొన్నారు.

వొకేషనల్ కళాశాలలో స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర

విశాలాంధ్ర - కర్నూల్ ఎడ్యుకేషన్: స్థానిక వొకేషనల్ కళాశాలలో స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.నాగస్వామి నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కళాశాల ప్రాంగణంలోని ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి, ప్లాస్టిక్ నిర్మూలనపై, ప్రత్యామ్నాయాల వినియోగంపై అవగాహన కల్పించారు. పరిసరాల, వ్యక్తి గత పరిశుభ్రత పట్ల అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మూడో పట్టణ పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ మహిళా పోలీస్ సిబ్బంది, కళాశాల లెక్చరర్స్ ప్రసన్న కుమార్, వాణి ప్రసన్న, రామకృష్ణ, మల్లికార్జున, కృష్ణ మోహన్, విజయ శేఖర్, జబీన్ అక్తర్, సోమేష్, ఉల్గోజి రావు, పాల్గొన్నారు.

ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన మంత్రి

విశాలాంధ్ర - బనగానపల్లె : ప్రజా సమస్యల పరిష్కారం కోసం వచ్చే అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశించారు.శనివారం బనగానపల్లెలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి వచ్చిన పలు విజ్ఞప్తులను మంత్రి స్వయంగా స్వీకరించడం జరిగింది. మంత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అర్జీల స్వీకరణ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా వివిధ వర్గాల ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలి వచ్చారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన ఆయా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. పరిష్కారమయ్యే వాటిని అక్కడికక్కడే పరిష్కరించారు.